

పెన్ పవర్

నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## రవీంద్రబాబుకు ఎమ్మెల్యే బొజ్జల పరామర్శ

**శ్రీకాళహస్తి – పెన్ పవర్, జనవరి 11**

శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలరు టిడిపి నాయకులు రవీంద్రబాబును శనివారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరామర్శించారు. రవీంద్రబాబు సతీమణి శ్రీదేవి ఇటీవల గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. శ్రీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరుకున్నారు. కర్మ క్రియలకు తాను హాజరవుతానని రవీంద్రబాబు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. శాసనసభ్యులు వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ధనుంజయలు నాయుడు, శ్రీకాళహస్తి పాల సొసైటీ మాజీ చైర్మన్ మునిరాజు నాయుడు, శ్రీకాళహస్తి జడ్పిటిసి కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి,లక్కమనేని మధుబాబు, శోభన్ నాయుడు, బాలాజీ రెడ్డి ,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశద్రోహులను ఊచకోత కోసి, తరిమికొట్టిన వడ్డే ఓబన్న మనకు ఆదర్శం

### వడ్డెర రాష్ట్ర నాయకులు స్వతంత్ర బాబు



**పలమనేరు జనవరి 11,(పెన్ పవర్):**

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో భాగమైన ఎంతోమంది మహానుభావులలో వడ్డే ఓబన్న స్థానం ప్రత్యేక మైందని రాష్ట్ర వడ్డెర నాయకులు, నియోజకవర్గ బీసీసెల్ కార్యదర్శి స్వతంత్ర బాబు అన్నారు. శనివారం టి.వడ్డూరు లో వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 11న రేనాటి ప్రాంతంలో ఓబన్న సంచార జాతి వడ్డెర కులములో పుట్టారన్నారు. తరువాత బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో రేనాటి పాలేగాళ్లకు మరియు కుంఫనీ (కంపెనీ)కి తవర్జీ(అధికారాన్ని కుంఫనీకి ఇచ్చినందుకు పాలెగాళ్లకు ఇచ్చే భత్యం) విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయి.అప్పటి నొస్సం పాలెగారు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు.ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం, అత్యంత దురదృష్టకరం.భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం,కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు వడ్డే ఓబన్న అని అన్నారు. నరసింహా రెడ్డికి ముఖ్య అనుచరుడిగా, తన నాయకుడిని మరియు అతని కుటుంబాన్ని కూడా కాపాడటంలో, ముఖ్య పాత్ర పోషించిన వడ్డే ఓబన్న వీరత్వాన్ని తక్కువచేయడాన్ని, ఈరోజు వడ్డెర జాతి మాత్రమే కాదు,సభ్య సమాజం మొత్తం చాలా సీరియస్ గా తీసుకుంది. కనీసం ఇప్పటి నుండైనా, స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగినంత గుర్తింపు లభిస్తే, సంచార జాతి వడ్డెర కులానికే కాదు,బడుగు బలహీన వర్గాలందరికీ సంఘంలో గౌరవం లభిస్తుందని భావించి, జనవరి 11న వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా జరుపు కుంటున్నామని ఆయన అన్నారు. అనంతరం సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు పూసలు రవి మాట్లాడుతూ.. ఈ సంచార జాతి స్వతంత్ర వీరుడి, జన్మదిన వేడుకల్లో పాల్గొని,నివాళులు అర్పించి,ఆయన త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రాచుర్యం చేయాలని అందరినీ కోరుకొంటున్నామని ఆయన తెలిపారు. ఇందులో జిల్లాఏపీ ఎన్జీజీఓ ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, వడ్డెర సంఘసభ్యులు మనోహర్,కృష్ణప్ప, రామచంద్ర, ఆదికేశవులు,మునీశ్వర, అనిల్, వెంకటేష్, దాసప్ప, సతీష్, శ్యాంప్రసాద్, మునితులసి, సురేంద్ర, లక్ష్మీనారాయణ,చిన్న న్న,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు,పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

### సి.ఐ.నరసింహరాజు హెచ్చరిక




**పలమనేరు జనవరి 11,(పెన్ పవర్)**

పలమనేరు మున్సిపాలిటీ మరియు రూరల్ మండలం నందు సంక్రాంతి పండగను పురస్కరించుకొని పట్టణాలు,గ్రామాలు, శివార్లు మరియు ఇతర ప్రాంతాల్లో కోడిపందాలు,పేకాట వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని సి.ఐ. నరసింహరాజు హెచ్చరించారు.ఈసందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎవరైనా ఈ కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు తోడ్పడిన,వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ స్పష్టంచేశారు. తెలుగువారికి సంక్రాంతి పండుగ సాంప్రదాయాలకు ప్రతీక.కాబట్టి కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలి. కానీ కోడి పందేలు, జూదాలు వంటి కార్యక్రమాలు మన సంస్కృతి సాంప్రదాయాలను, సమాజాన్ని దెబ్బతీయడం మాత్రమే కాదు,ఎన్నో కుటుంబాల జీవితాలను నాశనం చేస్తాయి.కావున యువత ఈ అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలి" అని సి.ఐ. పేర్కొన్నారు.

## సంక్రాంతి పేరుతో కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

### శ్రీ కాళహస్తి డి యస్ పి నరసింహమూర్తి హెచ్చరిక



**శ్రీ కాళహస్తి – పెన్ పవర్ జనవరి 11**

శ్రీ కాళహస్తి నియోజకవర్గ పరిధిలో సంక్రాంతి పండగ సందర్భంగా పట్టణం,గ్రామాలు, శివార్లు మరియు ఇతర ప్రాంతాల్లో కోడిపందాలు,పేకాట,గుండాటా వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని డి యస్ పి నరసింహమూర్తి హెచ్చరించారు. ఈసందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎవరైనా కొడిపందాలు,పేకాట నిర్వహణకు పాల్పడినా ప్రోత్సహించినా లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు తోడ్పడిన వ్యక్తులపై కఠినంగా చట్టపరమైన చర్యలు తప్పవని డి యస్ పి హెచ్చరించారు. తెలుగువారికి సంక్రాంతి పండుగ సాంప్రదాయాలకు ప్రతీక కాబట్టి కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలని కోరారు. కోడి పందేలు, జూదాలు వంటి కార్యక్రమాలు మన సంస్కృతి సాంప్రదాయాలను, సమాజాన్ని దెబ్బతీయడం మాత్రమే కాదు,ఎన్నో కుటుంబాల జీవితాలను నాశనం చేస్తాయి. అందుచేత యువత ఈ అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలి" అని డి యస్ పి నరసింహమూర్తి పేర్కొన్నారు.

## సంక్రాంతి పేరుతో కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

### సి.ఐ. వెంకటేశ్వర్లు హెచ్చరిక



**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, జనవరి 11**

శ్రీ కాళహస్తి మున్సిపాలిటీ మరియు రెండవ పట్టణ పొలిసు స్టేషన్ పరిధిలో సంక్రాంతి పండగ సందర్భంగా పట్టణం,గ్రామాలు, శివార్లు మరియు ఇతర ప్రాంతాల్లో కోడిపందాలు, పేకాట, గుండాటా వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని సి.ఐ. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈసందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎవరైనా కొడిపందాలు,పేకాట నిర్వహణకు పాల్పడినా ప్రోత్సహించినా లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు తోడ్పడిన వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ స్పష్టంచేశారు. తెలుగువారికి సంక్రాంతి పండుగ సాంప్రదాయాలకు ప్రతీక కాబట్టి కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలని కోరారు. కోడి పందేలు, జూదాలు వంటి కార్యక్రమాలు మన సంస్కృతి సాంప్రదాయాలను, సమాజాన్ని దెబ్బతీయడం మాత్రమే కాదు,ఎన్నో కుటుంబాల జీవితాలను నాశనం చేస్తాయి. అందుచేత యువత ఈ అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలి" అని సి.ఐ. పేర్కొన్నారు.

## పాడి రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**తొట్టంబేడు – పెన్ పవర్, జనవరి 11**

పాడి రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. తొట్టంబేడు మండలంలోని చిన్నసింగమాల గ్రామంలో శనివారం మినీ గోకులం షెడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సమస్యలను దృష్టిలో







పెట్టుకుని ఈ మినీ గోకులం షెడ్ల పథకాన్ని తీసుకురావడం జరిగిదని తెలిపారు. ఈ పథకాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అప్యాయంగా పలకరించారు. తర్వాత అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా యువత ఆట స్థలాన్ని బాగుచేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఆయన ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత విద్యార్థులు కోరిక మేరకు ఆట స్థలాన్ని బాగుపరచాలని కోరగా వెంటనే బాగు చేసి కాంపౌండ్ నిర్మించాలని ఎంపీడీవో



సురేంద్రనాథ్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, ఉన్నం ప్రసాద్ నాయుడు, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపీవో సుజాత, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

## సర్పంచ్ ఆవుల మాధవరావు





**కందుకూరు పెన్ పవర్, జనవరి 11**

ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పంచాయతీలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. శనివారం మండలంలోని కోవూరు గ్రామంలోని అన్ని వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబల్లే అవకాశం ఉన్నందున గ్రామంలోని అన్ని వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించినట్లు తెలిపారు. అదేవిధంగా పంచాయతీలో వీధి దీపాలకు మరోమ్మతులు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొని, గ్రామపంచాయతీకి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుల ఎన్నిక




**కందుకూరు పెన్ పవర్, జనవరి 11**

కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు మున్సిపాలిటీ, ఐదు మండలాల అధ్యక్షులను సెంట్రల్ పార్టీ కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులుగా నియమించారు. కందుకూరు మున్సిపాలిటీ - షేక్ .రఫీ,కందుకూరు రూరల్ - ఈదర వెంకట రమేష్ బాబు, గుడ్లూరు - కాపులూరి కృష్ణ, లింగసముద్రం -నోటి చిన్న వెంకటేశ్వర రెడ్డి, ఉలవపాడు - నన్నం పోతురాజు, వలెటివారిపాలెం - అనుమోలు లక్ష్మీనరసింహం లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు బుర్రా మధుసూదన్ యాదవ్ కు వైఎస్ జగన్మోహన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతుల సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయం

## మినీ గోకులం షెడ్లను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**ఉలవపాడు పెన్ పవర్, జనవరి 11**

రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని చాకిచర్ల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామ పాడి రైతు తలమాల వెంకటేశ్వర్లు నిర్మించిన గోకులం షెడ్ ను శనివారం ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా చాకిచర్ల గ్రామంలో గోకులం షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న మినీ గోకులం షెడ్లను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి పరిశ్రమను అభివృద్ధి పరిచేందుకు పాడి రైతుల సంక్షేమం కోసం ఉపాధి హామీ పథకం కింద 6 గేదెలకు, 4 గేదెలకు అవసరమైన షెడ్ ల నిర్మాణానికి 90 శాతం ప్రభుత్వం నిధులు ఇవ్వడం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా చేతివృత్తుల వారైనా గొర్రెలు, మేకల, కోళ్ల పెంపకం దారులకు కూడా ఈ షెడ్ లను కేటాయించడం జరిగిందన్నారు. మన కందుకూరు నియోజకవర్గంలో దాదాపు 88 షెడ్ లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు నియోజకవర్గంలో మంజూరు కాబడిన గోకులం షెడ్ లు 90 శాతం పనులు పూర్తి కాబడినవని ఎమ్మెల్యే తెలియజేశారు. ఒక్కో గోకులం షెడ్డు కు 1.50 లక్షల నుండి 2.30 లక్షల వరకు ఈ పథకం కింద రైతులు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. గత ఎన్నికల్లో ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ నిరంతరం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసం, వినాశనం, ఆర్థిక దుర్వినియోగం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదని, ముఖ్యంగా కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని, రైతుల సంక్షేమం కోసం మన ప్రభుత్వం నిరంతరం ఎంత మొత్తంలో ఖర్చు పెట్టటానికైనా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలియజేశారు..

గ్రామీణ పల్లెల్లో ముఖ్యంగా మహిళలు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్నారు. మన కందుకూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో పాడి పరిశ్రమ ద్వారానే ఎక్కువ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. మన కుటుంబాలకు ఈ గోకులం షెడ్ లు ఎంతో మేలు చేస్తాయని వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వివరించారు.

మంచి పనులు చేసే మంచి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరించాలని, ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రజలను కోరారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉద్యోగులందరూ విధులకు క్రమం తప్పకుండా హాజరుకావాలని, ప్రజలకు సరియైన వైద్యాన్ని అందించాలని వైద్యులను ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించిన ఉద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జె. బాబురావు, గ్రామ్ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, పార్టీ నాయకులు సుదర్శి శ్రీనివాసరావు, ఎందేటి శ్రీను, తాటితోటి రవి, చేతల భాస్కర్ పేరయ్య, పున్నేపల్లి, వెంకటేశ్వర్లు సన్నేబోయిన సుబ్బారావు, ఊటుకూరి రఘురామయ్య, నరసింహం, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి నేతలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -నూతన సి.సి రోడ్డు శంకుస్థాపన

## స్విమ్మింగ్ పూల్‌ను పున ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, జనవరి 11**

నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని స్థానిక శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరావు అన్నారు. పట్టణంలోని 2వ వార్డు లో ఉర్దూ స్కూల్ నుండి ఉప్పుచెరువు మెయిన్ రోడ్డు వరకు 19.50 లక్షల రూపాయలతో నూతనంగా సి.సి రోడ్డు నిర్మాణమునకు ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. గత దశాబ్ద కాలంగా కాలనీలో బురదమైయముగా ఉన్న రోడ్డులో నూతన సీసీ రోడ్డు నిర్మించాలని ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నోసార్లు అర్జీలు రూపంలో సమర్పించినప్పటికీ పట్టించుకోలేదని, గత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటూరి నాగేశ్వరరావు అధికారంలోకి రాగానే సి.సి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని తెలిపారని, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు వారికి కాలనీ వాసులు, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సూచనలతో మునిసిపల్ అధికారులు నియోజకవర్గ ప్రాంత వాసులు కోసం ఎస్. ఎస్ ట్యాంక్ వద్ద గల స్విమ్మింగ్ పూల్ మరమ్మత్తు పనులు పూర్తి చేయించారు. స్విమ్మింగ్ పూల్ ను శనివారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పునః ప్రారంభించారు. స్విమ్మింగ్ పూల్ పునః ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే మొక్క ను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కందుకూరు నియోజకవర్గం లో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామన్నారు. గత వైసీపీలో అభివృద్ధి నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురైన పనులను తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలములో పూర్తి చేసేందుకు ప్రణాళికను రూపొందించడం జరిగిందని, త్వరలోనే పట్టణంలో మరిన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ నాగూర్, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, ఉన్న వీరాస్వామి, కూనం నరేంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, గడ్డం మాలకొండయ్య, పువ్వాడి కోటయ్య, చుండూరి శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ ఇతర నాయకులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**లింగసముద్రం పెన్ పవర్, జనవరి 11**

మండలంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇతర కార్పొరేషన్ల ద్వారా జీవనోపాధి కల్పించడం కొరకు మొత్తం 44 మందికి సబ్సిడీతో కూడిన రుణములు బ్యాంకులు ద్వారా అందించుటకు ఈనెల 16వ తేదీ లోపల ఆన్లైన్ చేసుకోవాలి హనీ ఎంపీడీవో కట్టా శ్రీనివాసరావు తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 30 మంది చంద్రన్న స్వయం ఉపాధి ద్వారా 4 మంది బిసి అండ్ ఇబిసి కార్పొరేషన్ ద్వారా జనరల్ మెడికల్ షాప్ కొరకు రెడ్డి 1 ఏపీ ఈ బి సి 2 కమ్మ కార్పొరేషన్ 2 రెడ్డి కార్పొరేషన్ 3 ఆర్యవైశ్య కార్పొరేషన్ 1 బ్రాహ్మణ కార్పొరేషన్ 1 సబ్సిడీతో కూడిన రుణములు ఇచ్చుటకు ఈనెల 16వ తేదీ లోపు ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. అందుకొరకు రేషన్ కార్డు ఆధార్ కార్డు కులం సర్టిఫికేట్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ బ్యాంక్ పాసు పుస్తకం పాస్పోర్ట్ సైజు ఫోటో సెల్ ఫోన్ నెంబర్ తో సచివాలయం నందు కానీ ఆన్లైన్ సెంట్రల్ నందు కానీ అప్లై చేసుకోవలసిందిగా కోరారు.

# ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు



**కందుకూరు పెన్ పవర్, జనవరి 11**

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో సంక్రాంతి వేడుకలు ముందు రోజే హర్షాతిరేకంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల సిబ్బందికి రామయ్య కుటుంబం ఆధ్వర్యంలో వస్త్రాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామయ్య మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సిబ్బందిని గౌరవించడం తమ కుటుంబ ఆశయం అని చెప్పారు. కాలేజీ అభివృద్ధి, ప్రగతికి సిబ్బంది అంకితభావం ముఖ్యమైన పాత్ర పోషించిందని, సిబ్బందే తమ సంస్థకు అతిపెద్ద ఆస్తి అని రామయ్య పేర్కొన్నారు. టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ కాలేజీ సిబ్బందిని కుటుంబ సభ్యులుగా చూసే విధంగా మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తుందని చెప్పారు. సిబ్బందికి ఆరోగ్య బీమా, సుకన్య సమృద్ధి యోజన వంటి సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రిన్సిపాల్ డా. సి.హెచ్.రవి కుమార్ మాట్లాడుతూ, ప్రకాశం మేనేజ్‌మెంట్ ఉద్యోగుల వృత్తి అవసరాలతో పాటు వ్యక్తిగత అవసరాలను కూడా తీర్చుతున్నదని. అలాంటి మేనేజ్మెంట్ సిబ్బందికి వరం అన్నారు. వస్త్రాల పంపిణీ కార్యక్రమంలో ఆర్ అండ్ డి డీఎన్ డా.ఎం.లక్ష్మణరావు,వైస్ ప్రిన్సిపాల్ హరి బాబు, బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు మేత్రాసనం సహవారసీ పీఠాధిపతులుగా పట్టాభిషేకం







**దొనకొండ జనవరి 11 పెన్ పవర్**

మండల కేంద్రంలో పునీత అంతోని వారి దేవాలయం నందు గురుత్వ రజతోత్సవం మరియు మేత్రానుల అభిషేక కృతజ్ఞత దివ్య బలి పూజా కార్యక్రమాన్ని స్థానిక ఆర్ సి ఎం చర్చి వారి గురువుల ఆధ్వర్యంలో సంబరాలు కీర్తనలతో నృత్యాలతో శ్రీ రెవరెండ్ డాక్టర్ పిల్లి అంతోంనిదాస్ సహవారసీ పీఠాధిపతులు నెల్లూరు నేత్రాసనం పట్టాభిషేక అటహాసంగా పలువురిని ఆకట్టుకుంటూ పూజ బలి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రకాశం జిల్లా దొనకొండ లో స్థానిక ఆర్ సి ఎం చర్చి గురువుల సమక్షంలో గురుత్వ రజతోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం గజమాలతో సన్మానించడం జరిగింది అంతేకాకుండా ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఘనంగా స్వాగతం పలుకుతూ ఊరేగింపులతో ఉత్సవాలతో ఘనంగా పట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ స్థానిక దొనకొండలో పుట్టి పెరిగి ఇక్కడే గురు పట్టా పొందిన పిల్లి అంతోని దాస్ పట్టుదలతో నెల్లూరు మేత్రాసనం సహవారసీ పీఠాధిపతులుగా పట్టాభిషేకం పొందుతున్న డాక్టర్ రెవరెండ్ పిల్లి అంతోందాస్ ఆనందోత్సవాలతో సొంత ఊరిలో చేసుకోవటం మహా ఆనందదాయకంగా ఉందంటూ పలువురు పలు రకాలుగా ప్రశంసలు తెలియజేశారు అనంతరం మూడు జిల్లాల నుండి పట్టాభద్రులు గురువులు వేలాదిగా రావటం జరిగింది మరియు స్థానిక గురువులు తదితరులు ఆధ్వర్యంలో పూజ బలి కార్యక్రమం నిర్వహించారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేయటం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు బంధువులు స్నేహితులు ప్రతి ఒక్కరు శాలువా కప్పీ సన్మానిస్తూ అభినందనలు తెలియజేశారు. చేర వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రేమ విందు ఏర్పాటు చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక అన్ని దేవాలయాల కమిటీ సభ్యులు పాస్టర్లు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దూర ప్రాంతాల నుండి పాల్గొనడం జరిగింది.

## నేడు డి 3 సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 11**

విద్యుత్ మరమ్మత్తుల కారణం వలన ఆదివారం డి 3 సెక్షన్ పరిధిలో ఉదయం 7 గం నుండి ఉదయం 10 గం వరకు గాంధీనగర్, శివాజీనగ్, హరిహర నగర్, వడ్డివానికుంట, జెడ్ పి కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగా రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## స్టేట్ హైవేలను నేషనల్ హైవేలుగా మార్చాలి

- కేంద్రమంత్రికి ఎమ్మెల్యే ఏలూరి లేఖ
- స్పందించి సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి గడ్కరి
- ప్రత్యేక అధికారిని పంపి పరిశీలిస్తామని లేఖ
- ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 11**

బాపట్ల జిల్లా పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలోని పలు కీలక స్టేట్ హైవే లను నేషనల్ హైవేలుగా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి రాసిన లేఖకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి స్పందించారు. ఎమ్మెల్యే ఏలూరి రాసిన లేఖకు ఆయన సమాధానం పంపారు. తక్షణమే స్టేట్ హైవే లను నేషనల్ హైవేలుగా మార్చేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలిస్తామని ఇందుకోసం ఒక ప్రత్యేక అధికారిని పంపిస్తామని లేఖలో పేర్కొన్నారు. లేఖలో ప్రస్తావించిన ప్రధాన రహదారులను నిబంధనల ప్రకారం అప్గ్రేడ్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపాదనలు కోరుతామన్నారు. అభ్యున్నతికి పాటుపడుతూ సకాలంలో స్పందిస్తూ చర్యలు చేపడుతున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రతిపాదించిన హైవేల వివరాలు ఇలా... గుంటూరు టు నాగులప్పలపాడు వయా ప్రత్తిపాడు, పెద్ద నందిపాడు, పర్చూరు ,ఇంకొల్లు మీదుగా నాగులుప్పలపాడు వరకు 83.120 కిలోమీటర్లు స్టేట్ హైవే ని నేషనల్ హైవే గా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. అద్దంకి టు మోటుపల్లి వయా రేణగివరం, అలవలపాడు, చందలూరు, కొణికి, ఇంకొల్లు మీదుగా మోటుపల్లి వరకు 40.90 కిలోమీటర్లు స్టేట్ హైవే ని నేషనల్ హైవే గా మార్చాలని వివరించారు. బాపట్ల టు మార్టూరు వయా నర్సాయపాలెం, కంకటపాలెం, చెరుకూరు, వీరన్నపాలెం, కొమరినేని వారి పాలెం, ఉప్పుటూరు, పర్చూరు , యద్దనపూడి, మీదిగా దేగరమూడి ఎన్ హెచ్ 16 వరకు 53 కిలోమీటర్లు రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి కేంద్ర మంత్రి గడ్కరిని కోరారు.

## 13న పబ్లిక్ గ్రీవియన్స్ కార్యక్రమం తాత్కాలికంగా రద్దు




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 11**

ఈనెల 13వ తేదీ సోమవారం భోగి పండగ సెలవు దినం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే “పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం” కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడమైనదని ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదులు చేసేందుకు వ్యయ ప్రయాసలు పడి జిల్లా పోలీసు కార్యాలయంకు జనవరి 13న ప్రజల్వెరూ రావద్దని జిల్లా ఎస్పీ తెలియజేసారు.

## పాడి రైతుల సంక్షేమం కోసం ఎన్డీఏ ప్రభుత్వం విశేష కృషి

### గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి.

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 11**

పాడి రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. రాచర్ల మండలం, గౌతవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులాలను శనివారం ఉదయం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ని గ్రామ నాయకులు కార్యకర్తలు, పూల వర్షం కురిపించి పూలమాల, శాలువాల తో ఘనంగా సత్కరించి బాజా భజంత్రీలతో , టపాసుల మోతలతో , అశోక్ రెడ్డి నాయకత్వం వర్ధిలాలి అంటూ దిక్కులు పిక్కటిల్లే లా నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం అశోక్ రెడ్డి శిలాఫలకాలను ప్రారంభించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభోత్సవకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ. గతంలో ఎన్నడూ లేనివిధంగా పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేసి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతోందని, గిద్దలూరు నియోజకవర్గంలో పాడి రైతులకు ప్రోత్సాహకంగా మినీ గోకులాలు మంజూరు చేశామని, పశు సంవర్ధక శాఖ అధికారులు, ఉపాధి హామీ అధికారులు సమన్వయంతో మంజూరైన మినీ గోకులాలను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మినీ గోకులాల వల్ల పాడి పశువులు, ఎండ, వాన, వడదెబ్బకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటాయన్నారు. పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్డీఏ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ప్రతి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ గత పాలనలో జరిగిన తప్పిదాలను సరి చేసుకుంటూ ముందుకు వెళుతుందన్నారు. ప్రతి ఒక్కరికి మంచి చేయటమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల ఎంపీపీ షేక్ ఖాసీం బీ, స్థానిక సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపీటీసీ యెలం రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, ఎంపీడీఓ సూర వెంకటరామిరెడీ, అగ్రికల్చర్ ఏ డి బాలాజీ నాయక్, మండల ఏ పి ఓ మోషే, పశుసంవర్ధక శాఖ అధికారులు, మండల అధికారులు, మండల నాయకులు, భారీగా తరలి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్తు చార్జీల బిల్లులను భోగిమంటల్లో దగ్ధం చేయండి

### సిపిఎం జిల్లా కమిటీ పిలుపు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 11**

విద్యుత్ చార్జీలు పెంచబోము అంటూనే వినియోగదారుల మీద విపరీతమైన భారాలు మోపిన ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఈ నెల 13వ తేదీన భోగిమంటల్లో విద్యుత్ చార్జీల బిల్లులను దగ్ధం చేయాలని ప్రజలకు సిపిఎం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా నాయకులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన శనివారం స్థానిక సుందరయ్య భవనం లో జరిగినది. సమావేశ నిర్ణయాలను సిపిఎం జిల్లా కార్యదర్శి యస్. కె . మాబు పత్రికలకు వివరించారు. గత ప్రభుత్వం ప్రజల మీద విద్యుత్ ఛార్జీల భారం మోపినప్పుడు నాడు ప్రతిపక్షంగా ఉన్న వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారని, బాదుడే బాదుడని చర్చ చేశారని గుర్తు చేశారు. అంతేకాక తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని ప్రజలకు హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చాక ఇష్టారీతిన రకరకాల రూపాల్లో ప్రజల మీద విద్యుత్ భారాలు మోపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా ఈ చార్జీల పెరుగుదలకు గత ప్రభుత్వం నిర్ణయాలే కారణమని అనటం ప్రజల్ని మభ్యపుచ్చటమేనని ఆయన అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు పద్ధతులు అనుసరిస్తే వాటిని సరిచేయాల్సిన ప్రభుత్వం సరి చేయకుండా, వాటినే అమలు చేస్తూ తప్పించుకునే సాకులు చెప్పటం సిగ్గుచేటు అన్నారు. ఎప్పుడో వాడుకున్న విద్యుత్తుకు ఇప్పుడు చార్జీలు చెల్లించడం అనే ఈ సంస్కరణల పద్ధతిని సిపిఎం గత ప్రభుత్వ కాలంలోనూ నేడు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. జిల్లా ప్రజల మీద 78 కోట్ల విద్యుత్ చార్జీల అదనపు భారం మోపటం అన్యాయమని ఆయన అన్నారు. ఈ విద్యుత్ చార్జీల భారాలను నిరసిస్తూ ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా భోగిమంటల్లో విద్యుత్ చార్జీల బిల్లులను దగ్ధం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశానికి ముందుగా ఇటీవల కాలంలో ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తూ మరణించిన వారికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, డి సోమయ్య, ఎం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో నిర్మాణ రంగం కుదేలైంది

- నిర్మాణరంగంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- భూ కబ్జాదారుల భరతం పడతాం, ప్రజల ఆస్తులు రక్షిస్తాం - డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 11**

వైసీపీ విధ్వంసకర పాలనతో గత 5 ఏళ్లలో రాష్ట్రంలో నిర్మాణ రంగం కుదేలయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణ రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం నాడు ఒంగోలులోని ఏ వన్ కన్వెన్షన్ హాల్ లో ఒంగోలు బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ ప్రాపర్టీ అండ్ బిల్డింగ్ మెటీరియల్ షో కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఏపీలో నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారని, నిర్మాణ రంగంపై 34 లక్షల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని, ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చామని అన్నారు. నిర్మాణ రంగం నిరంతరం జరిగే ప్రక్రియ అని క్రిడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి ముందుంటామని, వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూసమస్యలకు ముఖ్య కారణం అన్నారు. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజల ఆస్తులను రక్షిస్తామని మంత్రి అన్నారు.



## గడ్డి మందు కొట్టడంతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### రైతులను మోసం చేసిన విజయ ఫెర్టిలైజర్స్ షాప్ లైసెన్స్ రద్దు చేయాలి- సిఐటియు



గిద్దలూరు పెన్ పవర్ జనవరి 11

గిద్దలూరు మండలం లోని వెల్లు పల్లె ,వెంగలరెడ్డి పల్లె గ్రామాలలోని రైతులు నవంబర్ 25వ తేదీన దాదాపు 50 ఎకరాలలో పది మంది రైతులు శనగలో గడ్డి ఎక్కువ ఉందని వెంగల్ రెడ్డి పల్లె లోని విజయ ఫెర్టిలైజర్ షాప్ నందు గడ్డి మందు తెచ్చి ఆ రైతులు శనగ పంట పైరు లో పిచికారి చేయగా శనగ మొత్తం నల్లగా మాడిపోయి పంట నష్టం జరిగిందని ఆ నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని శనివారం సిఐటియు నాయకులు టి ఆవులయ్య దెబ్బతిన్న పంటను పరిశీలించారు. సందర్భంగా సిఐటియు నాయకులు టి ఆవులయ్య మాట్లాడుతూ రైతులను మోసం చేసిన విజయ ఫెర్టిలైజర్స్ షాప్ పై చర్యలు తీసుకోవాలని పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతుకు జరిగిన నష్టం పై అంచనా వేసి ఏ కంపెనీ మందు అయితే రైతు పిచికారి చేశాడు ఆ కంపెనీ యజమాన్యంపై ,అమ్మిన ఫెర్టిలైజర్ షాప్ యజమానిపై చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరగకపోతే కార్మిక సంఘాలుగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తి అందరికీ అవసరం

### పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు






పొదిలి, పెన్ పవర్ జనవరి 11

క్రీడా స్ఫూర్తి అందరికీ ఎంతో అవసరమని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు అన్నారు శనివారం రాత్రి స్థానిక విశ్వశాంతి ఉన్నత పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి షటిల్ బ్యాట్మెంట్ పోటీలను రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు అనిల్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహ తారు డా నికి ఎంతగానో దోహదపడతాయన్నారు అంతేగాక క్రీడల వల్ల పట్టుదల ఓర్పు, సహనం లాంటి మంచి లక్షణాలు కూడా అలవాడతాయని చెప్పారు క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి, తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని అనిల్ కోరారు నిర్వాహకులు రహమాన్, నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ పోటీల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి తమ కృతజ్ఞతలు తెలిపారు అలాగే పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి 30, 116 రూపాయల ను అనిల్ కుమార్ అందిస్తున్నారని, రెండవ బహుమతి 20, 116 రూపాయలను జనసేన పార్టీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు అందిస్తున్నారని, అదేవిధంగా మూడవ బహుమతి 10, 116 రూపాయల బహుమతిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ అందిస్తున్నట్లు చెప్పారు అలాగే పొదిలి మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి వి శ్రీనివాసులు 10, 116 రూపాయలన భవాని శ్రీను 10, 116 రూపాయలన మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం నాయకులు డాక్టర్ ఇమామ్ సాహెబ్ 5, 116 రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నారని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన, పలువురు పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు పెన్ పవర్ జనవరి 11

రాచర్ల మండలం, ఫారం గ్రామంలో ఆనారోగ్యంతో బాధపడుతూ విశ్రాంతి తీసుకొంటున్న టిడిపి కార్యకర్త దూదేకుల ఖాసీం ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శిం చారు. కుటుంభం సభ్యుల తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే తో పాటు మండల నాయకులు కూడా పాల్గోని ఖాసిం ను పరామర్శించారు.



# వడ్డే ఓబన్న గొప్ప పోరాటయోధుడు

## రాష్ట్ర మంత్రి డా.డోలా











స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 11

వడ్డే ఓబన్న గొప్ప పోరాటయోధుడని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఓబన్న జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో శనివారం ప్రకాశం భవనంలో జరిగిన జయంతి కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి వీరు పుష్పాంజలి ఘటించారు. అనంతరం డిఆర్ఓ బి.చిన ఓబులేసు అధ్యక్షతన జరిగిన జయంతి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ 1807 లో ప్రస్తుత నంద్యాల జిల్లా సంజామల మండలంలోని నొస్సం గ్రామంలో ఓబన్న జన్మించారని తెలిపారు. అప్పట్లో గ్రామ రక్షకునిగా (తలారి) పని చేశారని చెప్పారు. బ్రిటిష్ పాలనతో గ్రామ రక్షకుల జీతాలు రద్దు చేయబడిన తరువాత రైతులపై అధిక పన్నులు విధించడం ప్రారంభం కావడంతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైందని అన్నారు. సుమారు 9వేల మంది స్థానికులతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టారని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నేతృత్వంలో సాగిన ఈ ఉద్యమంలో ఓబన్న కీలక పాత్ర పోషించారని చెప్పారు. తొలి స్వాతంత్ర్య సంగ్రామంగా చెప్పుకునే 1857 నాటికంటే ముందే బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో ఓబన్న ధైర్య సాహసాలు అసాధారణమని మంత్రి కొనియాడారు. ఇంతటి గొప్ప పోరాట యోధుడి జయంతిని అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో తొలిసారిగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఎంపీ మాట్లాడుతూ ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. మేయర్ మాట్లాడుతూ పోరాట ప్రతిభకు ప్రతిరూపంగా ఓబన్న నిలిచారని కొనియాడారు. బాలాజీ మాట్లాడుతూ ఓబన్న గొప్ప బి.సి. నాయకుడని అభివర్ణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటవీరులను స్మరించుకోవడం సముచితమన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో అప్పట్లో కిందిస్థాయి ఉద్యోగిగా ఉన్న ఓబన్న దీక్షాదక్షతలు నేటి ఉద్యోగులకు, యువతకు స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు. వడ్డెర సంఘం నాయకులు వల్లెపు రాఘవులు, కుంచాల వెంకటేశ్వర్లు, తన్నీరు ఆంజనేయులు, శివప్రసాద్ మాట్లాడుతూ ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారికంగా ఒంగోలులో ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని సందర్భంగా వారు కోరారు. దీనిపై మంత్రి తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. వచ్చే ఏడాది ఓబన్న జయంతిని అధికారిక విగ్రహం వద్ద నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రియాజ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, జిల్లా బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, స్టెప్ సి.ఈ.ఓ. శ్రీమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్నకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు పెన్ పవర్ జనవరి 11

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ఉదయం రాచర్ల మండలంలో పర్యటించారు. స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా గౌతవరం గ్రామంలో వారి చిత్ర పటానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని మొదటిసారి సవాలు చేసిన సైరా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాటంలో, జీవితాంతం వెంట నిలిచిన ఒక మంచి స్నేహితుడు, సేనాపతి వడ్డే ఓబన్న అని, ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆనాడు బ్రిటిష్ పాలనలో భరణాలు ఎగ్గొట్టడంలో గాని, రైతుల పై అధిక పన్నులు విధించడంలో కానీ బలవంతంగా వసూలు చేస్తున్న శిస్తులకు వ్యతిరేకంగా 1845లో సైరాతో మొదలైన ఉద్యమంలో ఓబన్న సైన్యాధికారిగా పనిచేశారన్నారు. గిద్దలూరు గ్రామ సమీపంలో జగన్నాథ కొండ వద్ద నర్సింహారెడ్డి, ఓబన్న తమ బలగాలతో ఉన్నట్టు ఒక దేశద్రోహి ఇచ్చిన సమాచారంతో బ్రిటీష్ బలగాలతో జరిగిన భీకర పోరాటంలో ఓబన్న తన 39వ ఏళ్లకు వీరమరణం పొందారని ఇలాంటి స్వాతంత్ర సమరయోధుడికి నివాళులు అర్పించి స్మరించుకోవటం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద పార్లమెంటు నాయకులకు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ధర్మ జీవనమే ముక్తి మార్గం

### బౌద్ధ భిక్షు బోధి హీన



స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 11

మానవుడు ధర్మమార్గంలో జీవించటం ద్వారానే ముక్తిని సాధించగలడని ధర్మపథమే సమాజానికి శ్రీరామరక్ష అని శ్రీలంకు చెందిన బౌద్ధ భిక్షువు బోధి హీన అన్నారు. శనివారం ఆయన స్థానిక అన్నవరప్పాడులోని శివం ఫౌండేషన్‌కు విచ్చేశారు. ఆయనకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి, శ్రీ కాశీనాయన స్వామి దేవాలయంలో పూజా కార్యకక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బౌద్ధ ధర్మం ఎంతో సనాతనమైనదని దానిని ప్రపంచం నలుమూలలా ప్రచారం చేయటం కోసం తాను పర్యటిస్తున్నట్లు తెలిపారు. మానవుడు ధర్మమార్గంలో జీవించటానికి అవసరమైన ఎన్నో సూత్రాలను బౌద్ధ ధర్మం పేర్కొంటుందని అన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ ఆధ్యాత్మిక పథంలో పయనిస్తున్న బౌద్ధ భిక్షువు తమ ఆశ్రమానికి రావటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం నిరుపేద మహిళ పెదకత్తుల కోటేశ్వరమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బౌద్ధభిక్షువు బోధిహీన్ చేతులమీదుగా అనాధలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ ఏ.ఆర్.ఏఎస్పీ అశోక్‌బాబు, నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, తన్నీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపేగు వ్యాధికి కిమ్స్ వైద్యుల అద్భుత చికిత్స

### అరుదైన వ్యాధికి అంతర్జాతీయ చికిత్స





స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 11

37 సంవత్సరాల భవనకార్మికుడు గత 3 సంవత్సరాలు గా అన్నం, నీరు మింగటానికి; తీవ్రమైన ఇబ్బంది పడుతూ ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు జీర్ణకోశ.. కాలేయ విభాగం లో నిష్ణాతులైన; డా. జగదీశ్వర్ రెడ్డి ని సంప్రదించారు. జగదీశ్వరెడ్డి, డా. అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి;అన్న ప్రేగు లో కండరం బిగుతుగా మారడం వలన ఈ సమస్య వచ్చిందని నిర్ధారించారు. దీనికి కోత, కుట్టు లేకుండా ఎండో స్కోపి;ద్వారా బిగుతుగా ఉన్న కండరాన్ని సడలించారు. అతి తక్కువ ఖర్చు లో అంతర్జాతీయ ప్రమాణాలతో, తక్కువ సమయం లో రోగి కి దీర్ఘ కాలికంగా ఉన్న వ్యాధి నయం చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ ఈ.డి. గిరి నాయుడు మాట్లాడుతూ ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో కిమ్స్ హాస్పిటల్స్, ఒంగోలు లోనే అతి తక్కువ ధరల్లో లభ్యం అవుతున్నాయి తెలిపారు. వీటితో పాటు జీర్ణకోశ, కాలేయ, క్లోమగ్రంధి లో గల వ్యాధుల కు ఉత్తమమైన చికిత్స అన్ని వేళల్లో అందిస్తామని తెలియజేశారు. కిమ్స్ హాస్పిటల్ సీ. ఓ. ఓ.; కె. అంకిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ టి. శ్రీహరి రెడ్డి ఈ చికిత్సను విజయవంతం చేసిన వైద్యబృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# 13 నుండి శ్రీగిరిలో ధనుర్మాస విశేష ఉత్సవాలు

స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 11



ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస విశేష ఉత్సవాలను ఈ నెల 13 నుండి 15 వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి.. కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు.. ఆలయ ధర్మకర్తలు వెల్లడించారు. 13 వ తేదీ సోమవారం సాయంత్రం 6.30 లకు శ్రీవారి శేష వాహన సేవ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు.. అచ్చ తెలుగు అవధాని డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ధనుర్మాస వైభవం అనే అంశం పై ఉపన్యసిస్తారు. 14 వ తేదీ మంగళ వారం సాయంత్రం 6.30 లకు శ్రీవారి ఊంజల సేవ సందర్భంగా ప్రముఖ గాయకులు.. శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వి వి ఎస్ వినోద్ కుమార్ చే గాత్ర కచేరీ జరుగుతుంది. 15 వ తేదీ బుధ వారం సాయంత్రం 6 గంటలకు శ్రీవారి తిరు వీధి ఉత్సవం.. స్వర్ణ సుబ్బారావు బృందంచే కోలాట ప్రదర్శన జరుగుతాయని శ్రీగిరి ధనుర్మాస విశేష కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.